

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శనివారం 17 జనవరి 2026 6 పేజీలు


# జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం




- రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగనుంది.
- దీంతో కామా రెడ్డి జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి.
- మెజారిటీ చైర్మన్ స్థానాలపై కాంగ్రెస్ గురి
- సత్తా చాటాలని బీజేపీ ప్లాన్
- గట్టిపోటీ ఇస్తామంటున్న బీఆర్ఎస్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉండగా 92 వార్డులలో ఎన్నికలు జరగనున్నా యి. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పా ర్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కదనరంగంలోకి దూకనున్నాయి. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. నాలుగు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. గతంలో మూడు మున్ని పాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురగా ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తనవైపు తిప్పుకుంది. ఈ సారి ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రణాళిక రచిస్తోంది. ఈ మేరకు క్యాడరు సమాయత్తం చేస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో అన్ని పనులు చక్కబెడతామని హామీలిస్తున్నారు. 2లో




## నేడు మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ లో డ్రా
- జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు భీంగల్, ఆర్మూర్, బోధన్ మున్సిపాలిటీల వార్డులకు మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17న (శనివారం) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ డ్రా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించిన వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.00 గంటలకు డ్రా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ మున్సిపాలిటీ వార్డుల ఖరారుకై ఉదయం 10.15 గంటలకు, బోధన్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.30 గంటలకు, నిజామాబాద్ నగర పాలక సంస్థ డివిజన్లలో మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 11.00 గంటలకు డ్రా ప్రక్రియ కొనసాగుతుందని సూచించారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.



## సంబరంగా సంక్రాంతి సంబరాలు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గురువారం సంక్రాంతి పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. పొద్దు పొడవక ముందే నిద్ర లేచిన ఆడపడుచులు తలంటు చేసి ఇంటిముందు అలుకు చల్లి ఇంద్ర ధనుస్సులను తలపించే ముగ్గులు వేసి గొబ్బిదేవతకు పూజలు చేసి ఇంటి ముందు హరిదాసులు కీర్తనలు పడుతుంటే గంగిరెద్దుల వారు, బుడబుక్కలోల్లు ఇంటి ముందు సందడి చేస్తుంటే వారికి దానధర్మాలు చేయగా చిన్నారులు గాలి పటాలతో కేరింతలు కొడుతుంటే ఆయా వార్డులు, గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగా ఆయా చోట్ల గోధరంగదేవి కళ్యాణం నిర్వహించగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

(వివరాలు లోపలి పేజిల్లో)







సూర్య www.suryaa.com

శనివారం 17 జనవరి 2026

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

**- కామారెడ్డిలో బీజేపీతో పోటీ**

కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కామారెడ్డిలో ఇప్పటికే బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సారథ్యం వహిస్తున్నారు. మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు క్యాడర్ కు దిశానిర్దేశం చేస్తున్నారు. పట్టణంలో బీజేపీ బలంగా ఉందన్న ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో అధికార పార్టీతో పోటీకి బీజేపీ సై అంటూ కాలుదువ్వుతోంది

**- ఎల్లారెడ్డి ప్రతిష్టాత్మకం**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల తర్వాత రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నియోజక వర్గంలో బీఆర్ఎస్ సర్పంచులు సైతం భారీగా గెలుపొందారు. నియోజకవర్గంలో సర్పంచ్ అభ్యర్థిపై దాడి. కేసుల నమోదుతో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఈ అవకాశాన్ని అక్కడి బీఆర్ఎస్ నాయకులు అందిపుచ్చుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా సాగనుందన్న ప్రచారం సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే సురేందర్ క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిధుల సేకరణపై దృష్టి పెట్టారు. అత్యధిక నిధులు తీసుకురావడానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇక్కడ బీజేపీ మాత్రం సైలెంట్గా ఉన్నట్టు ప్రచారం సాగుతోంది.

**- అధికార పార్టీ హవాలి**

బాన్సువాడ మున్సిపాలిటీలో బీజేపీ, బీఆర్ఎస్ అంతంత మాత్రంగానే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ రెండు పార్టీలకు స్థానికంగా నాయకత్వ లోపం ఉందని విమర్శలు వస్తున్నాయి. బాన్సువాడలో పోచారం, ఏనుగు రెండు వర్గాలుగా ఉన్నా అంతిమంగా ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కోసమే ప్రణాళికలు రచిస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గంలో బిచ్కుంద మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడింది. మొదటిసారి ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పట్టుదలతో ఉన్నారు. వెనుకబడిన ప్రాంతం కావడంతో నియోజక వర్గానికి ప్రత్యేక నిధుల కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీకి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధికి బాటలు వేస్తానని అక్కడి ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఏది ఏమైనా సరే మరి రెండు రోజుల్లో పార్టీల రిజర్వేషన్లు తేలిపోనున్నాయి. దీంతో అభ్యర్థులు ఎవరనేది స్పష్టంగా తెలిసిపోతుంది. తదుపరి నామినేషన్ల ప్రక్రియ ప్రచారం కార్యక్రమం




ప్రారంభమవుతాయి మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం మొత్తం 15 రోజుల్లో పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా ఎన్నికల సంఘం కూడా తొందరగా ముగించాలని ఉద్దేశంతో ఎన్నికల కసరత్తు ఇప్పటికే ప్రారంభించి కొలిక్కి వచ్చింది త్వరలో నోటిఫికేషన్ విడుదల వచ్చేసి త్వరితగతిన రిజర్వేషన్లు నామినేషన్లు ఉపసంహరణలు ఎన్నికలు పోలింగ్ గెలుపు అనంతరం ప్రమాణస్వీకార కార్యక్రమం తో మున్సిపల్ ఎన్నికలను ముగించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రత్య మృగాన్ని ఎన్ని వెంటనే ఎంపీటీసీ జెడ్పిటిసిల ప్రక్రియ కూడా పూర్తి చేద్దామని ఆలోచనలో ఎన్నికల సంఘంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది.



## రోడ్డు భద్రతపై అవగాహన కే "అరైవ్ అండ్ ఎలైమ..

**- ఏసిపి రాజా వెంకటరెడ్డి..**

సూర్య-నవీపేట్

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకే అరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏసిపి రాజా వెంకటరెడ్డి శుక్రవారం అన్నారు. మండలంలో కోస్లీ పంచాయతీ పరిధిలో గల ఫకీరాబాద్ గ్రామంలో సురక్షిత గమ్యం - జీవన ప్రయాణం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులందరికీ ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎసిపి చేతుల మీదుగా 4 చొప్పున క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ కిట్లను గ్రామ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముందుగా గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు యువకులు బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో స్థానిక పోలీసులు యువకుల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించి ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు శ్రీకాంత్, యాదగిరి గౌడ్, సర్పంచ్ బాబు సింగ్, ఉపసర్పంచ్ సందీప్ తోపాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

సూర్య వేల్పూర్

రాష్ట్రంలో సీఎం కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దృష్ట్యా ఆటలపై ఆసక్తి కలిగిన వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. గ్రామస్థాయి పోటీలు ఈనెల 17న ప్రారంభమై ఈనెల 22 వరకు జరుగుతాయని అందులో గెలుపొందిన వారికి మండల స్థాయిలో 28వ తేదీ నుండి 31 వరకు క్రీడలు జరుగుతాయని కావున క్రీడలు ఆటలు ఆడేవారు ఈరోజు సాయంత్రం వరకు మీ సేవలో దరఖాస్తు చేసుకొని గ్రామపంచాయతీలో దరఖాస్తు కాపీ సమర్పించవలసిందిగా అధికారులు తెలిపారు.

## ముగిసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్.

సూర్య.బీర్కూర్




గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతిగా మీర్జాపూర్ , రెండవ బహుమతిగా కిష్టాపూర్ గెలిచిందని ఆర్గనైజర్లు తెలిపారు. అనంతరం గెలిచిన టీం లకు సర్పంచ్ మన్యవ్వ గంగొండ, ఉప సర్పంచ్ అట్కరి కృష్ణ చేతుల మీదుగా కప్పులను అందజేశారు. ఈ సందర్భంగా కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహభావంతో ఆటలను ఆడాలని, ఓటమి గెలుపుకు నాంది అని ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా విజయం కోసం అవకాశాలు సృష్టించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ జెట్టి,భాస్కర్, అయినాల సాయిలు, రవీందర్ జెట్టి,దండు గంగాధర్ వార్డు సభ్యులు, ఆర్గనైజర్లు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవ యువసేవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సూర్య బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని నవ యువసేవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను యూత్ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలకు సీనియర్ జూనియర్ సబ్ జూనియర్ విభాగాలు పోటీలు నిర్వహించడం జరిగింది. సీనియర్ కృతిక,జూనియర్ ఉమామహేశ్వరి, సబ్ జూనియర్ కార్తిక ఈ పోటీల్లో విజేతలుగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్, వార్డు సభ్యులు నవీన్, కిషన్, కోటేష్, అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

సూర్య రెంజల్



తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ఈ తరం వారికి గుర్తు చేస్తూ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజుల నుండి భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, గాలిపటాల హోరు, సంప్రదాయ పిండి వంటలు చేసుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో పెద్దలు, యువతీ, యువకులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల " సంబరం"

సూర్య కామారెడ్డి టౌన్



సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆడపడుచులు ముగ్గులతో చూడముచ్చట సంబరాలతో గొబ్బెమ్మలతో వాకిళ్ళలో రంగుల హరివిల్లు తో ఆడపడుచుల ఆనందాలతో పట్టణంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు... ముచ్చటగా మూడు రోజులపాటు.. భోగి, సంక్రాంతి , కనుమను ఘనంగా జరుపుకున్నారు, చిన్నారులు గాలిపటాలతో సెలవులను గడిపేస్తున్నారు ఎందరో ఆనందంలో మునిగి తీరుతున్న సందర్భంలో కొందరికి చైనా మాంజాతో ఇబ్బందులు ఎదురయ్యాయి.

## కనుమ పండుగ - పశువులకు కృతజ్ఞతగా రైతుల పూజ.

సూర్య మోపాల్



సంక్రాంతి పండుగలో మూడో రోజు కనుమ పండుగను పశువుల పండగగా జరుపుకుంటారు.రైతులు తమకు సహాయపడే పశువులకు కృతజ్ఞతగా వాటిని పూజిస్తారు. ఆవులు, ఎద్దులులకు స్నానం చేయించి, అలంకరించి, పూజ చేసి, కొత్త ధాన్యంతో చేసిన పొంగిలిని తినిపిస్తారు. ఈ రోజున మినప గారెలు తినడం, మాంసాహారం వండుకోవడం, ముత్తైదువులకు పసుపు బొట్టు ఇవ్వడం వంటి ఆచారాలు కూడా ఉన్నాయి. ద్వాపర యుగం నుంచి ఈ పండుగను జరుపుకుంటున్నారని పురాణాలు చెపుతున్నాయి.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలి

**- తహసిల్దార్ సురేష్**

సూర్య,లింగంపేట్

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలని తహసిల్దార్ సురేష్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల తహసీల్ కార్యాలయ ఆవరణలో లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు ఎలిమెంట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రయాణం చేయాలన్నారు. మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని వాహనదారులకు సూచించారు. యువత అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,నయాబ్ తహసిల్దార్ రాందాస్,ఎంపీఓ మలహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,సూపర్డెంట్ పవన్,రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో గత మూడు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా ముగిశాయి. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలతో జనవరి 15, 2026 నాటికి ఈ ఏడాది సంక్రాంతి వేడుకలు అధికారికంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను రాజంపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యంత ఉత్సాహం, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. భోగి పండుగ రోజున ఉదయం నుంచే భోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, యువత, పెద్దలు కలిసి భోగి మంటల చుట్టూ చేరి పాత





వస్తువులను దహనం చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మకర సంక్రాంతి రోజున ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు అలరించాయి. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో నువ్వుల లడ్డూలు, పొంగలి, అరిసెలు వంటి వంటకాలు సిద్ధం చేసి పండుగ శోభను మరింత పెంచారు. కనుమ పండుగ సందర్భంగా గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుపోషణకు ప్రాధాన్యం ఇస్తూ పశువులకు పూజలు నిర్వహించారు. యువత క్రికెట్, కబడ్డీ వంటి క్రీడా పోటీలను నిర్వహించి పండుగ సందడిని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉద్యోగాలు, చదువుల నిమిత్తం నగరాల్లో నివసిస్తున్న ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. దీంతో రాజంపేట మండల కేంద్రం పండుగ రోజులలో సందడిగా మారింది. అయితే పండుగ ముగియ డంతో తిరుగు ప్రయాణాలు ప్రారంభమయ్యాయి. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జాతీయ రహదారులపై ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్లను నడిపిస్తూ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాజంపేట మండల కేంద్రంలో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను మరోసారి గుర్తు చేసింది. బంధుత్వాలు, ఐక్యత, ఆనందం పంచుకున్న ఈ పండుగ ముగిసినా, ఆ శుభం, సంతోషం ప్రతి ఇంట్లో ఎప్పటికీ నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఘనంగా రంగవల్లి పోటీలు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలో శుక్రవారం కనుమ,సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ ఘనంగా రంగవల్లి పోటీలు నిర్వహించారు. కులమా తలాకు అతీతంగా ఈ రంగవల్లి పోటీలను పాల్గొనాలని పిలుపు నివ్వడంతో కులాల కతీతంగా ప్రజలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను సర్పంచ్ తహసీన్ షరిఫ్ అందజేశారు. పోటీలో పాల్గొన్న వారం దరికి కూడా పార్టిసిపేట్ బహుమతులను అందజేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలంతా కుల మతాల కతీతంగా పండు గలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఎప్పుడు పండు గలు ఇలాగే సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని అన్నారు. నల్లమడుగు గ్రామం నా కుటుంబమని గ్రామంలో ఉన్న ప్రజలంతా ఓకే కుటుంబం సభ్యులుగా కలిసిమెలిసి ఉందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువతులు,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీ అవేర్నెస్ అరైవ్ అండ్ లైవ్ రోడ్డు భద్రతపై అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మధ్యాహ్నం కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ గురించి ాతీతీఅజవ ఖఅస ాశ్రీఅజవ ప్రోగ్రామ్ కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ మధు మోహన్ (లోకల్ బాడీస్) రాగా, కామారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడు రవీందర్ మరియు+చీ+ూం అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి గార్ల తో పాటు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని అధికారులు మరియు సిబ్బంది ఉన్నారు. కళాబృందం వారు వారి పాటలతో అందరినీ అలరించి అందరికీ అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించటం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రంజిత్ ఏర్పాటు చేయగా, సి.ఐ రామన్ ముందుండి నడిపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ఇతర ఉన్నతాధికారులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన పూర్వ విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జాల సత్యంను శుక్రవారం మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన తన తోటి పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వ స్నేహితుడు సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయమని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని స్నేహితులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనార్ధనరెడ్డి, స్వామిరెడ్డి,మహేందర్ రెడ్డి, సంగారెడ్డి,మహేందర్, శ్రీనివాస్,పర్శరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ఆశీస్సులే నా బలం

**- మాజీ కౌన్సిలర్ జి.లింగమేశ్వర్**

**సూర్య బాన్సువాడ**



రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు ఉంటే తిరిగి బాన్సువాడ మున్సిపాలిటీ బరిలో నిలబ డేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జి.లింగమేశ్వర్ స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తిని వ్యక్తం చేస్తూ,పార్టీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. బాన్సువాడ మున్సి పాలిటీ ఏర్పడిన తొలినాళ్లలోనే 11వ వార్డు నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందిన లింగమేశ్వర్, తనపదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లుపేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అర్హులైన ప్రతి కుటుం బానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం శ్రమించామని తెలిపారు. ముఖ్యంగా కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద,బలహీన వర్గాలకు అందేలా సహకరించడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామని వెల్ల డించారు. వివిధ సం క్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల నమ్మకాన్ని సంపాదించ గలిగా మని ఆయ న అన్నారు. రానున్న ఎన్నికల్లో పోటీ విష యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,అలాగే ఆయన తనయుడు భాస్కర్ రెడ్డి ఆశీస్సులు ఉంటేనే తాను బరిలో ఉంటానని లింగమేశ్వర్ స్పష్టంగా తెలియజేశారు. రాజకీయంగా తనకు పోచారం కుటుంబమే ప్రధాన బలమని,వారి సూచనలను తూచా తప్ప కుండా పాటిస్తూ ముందుకు సాగు తాననితెలిపారు. బాన్సువాడ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో ఉన్నానన్నారు. పదవులు తనకు ముఖ్యం కాదని పోచారం కుటుంబం వెంట ఉండడమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు.

## వెంకన్న సన్నిధిలో పోల్కంపేట్ శ్రీరామ మండలి భజన

**సూర్యలింగంపేట్**



కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు నేడు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతిలో అకాండ అరినామా సంకీర్థన చేయనున్నారు. భజనలో మంచి భక్తి పారవేశంతో కూడిన భక్తి పాటలు తిరుమల వెంకన్న సన్నిధిలో ఆలకించి పలువురి మన్ననలు పొందారు. భక్తి మార్గంలో వెళ్తున్న వారిని పలువురు అభినందించారు. గ్రామానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు ఇప్పటికి మూడు సార్లు తిరుపతి దేవుస్తానానికి వెళ్లి భజన సంకీర్తన నిర్వహించారు. తిరుమల దేవస్థాన సంకీర్తనకు వెళ్లినవారు గ్రామానికి చెందిన శ్రీరామ భజన మండలి అధ్యక్షుడు నిజ్జన రామలింగం, ముస్త్యాల నడిపి బాబు,చింతకుంట రాజు,బండ మహేష్,కోర్పోతు పెద్ద సాయిలు, చాకలి రమేష్, చాకలి కుమార్,నిజ్జన నరేష్,తలారి యాదగిరి, సాతెల్లి సాయిలు,సాతెల్లి గంగారం,వడ్ల నర్సింలు, క్యాసెల్ల సాయిలు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి అయ్యలగుట్ట శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట అయ్యలగుట్ట శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ అమావాస్య జనవరి 18 ఆది వారం రోజున నిర్వహిస్తున్నట్లు అయ్యలగుట్ట ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆదివారం ఉదయం 9:30 ని.ల నుండి చిన్న పల్లకి సేవ గ్రామంలోని శివాలయం నుండి అయ్యలగుట్టకు ఊరేగింపుగా తీసుకెళ్తారు. తర్వాత అందంగా అలంకరించి అభిషేకం చేసిన పిదప భక్తుల దర్శనాలు ఆరంభం అవుతాయి. మధ్యాహ్నం 12 గంటలకు బలి కార్యక్రమము ఉంటుంది. 12:30 నుండి అన్నప్రసాద సత్రము కొనసాగుతుంది. అయ్యలగుట్ట చుట్టూ ఎడ్లబండ్లతో చిన్నశావ సేవ తిరిగే కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7:30 నుండి మహిళలు మంగళహారతులతో భజన కళాకారులచే పెద్దశావ సేవ సోమవారం ఉదయం 4:30 నిమిషాల వరకు పల్లకి శివాలయంలోకి ప్రవేశిస్తుందని వివరించారు. కావున భక్తులు భారీ మొత్తంలో జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆనందోత్సాహాలతో సాయి పల్లకి సేవ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా శ్రీ సాయిబాబా దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ క్రియాశీల కార్యవర్గ సభ్యులు ఆనందోత్సాహాలతో సాయి పల్లకి సేవలో తరించారు. గోవింద సాయి దివ్య యోగాశ్రమము, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయము, శివాలయము వ్యవస్థాపకులు కుండలిని జ్ఞాన యోగి, అవధూత బ్రహ్మ, స్వర్ణజ్ఞాని శ్రీ శ్రీ శ్రీ గోవిందగిరి స్వామి ధ్యాన మందిరంలో భజన కళాకారులు, సాయి సేవకులు గురుదేవులను స్మరించి సామూహిక ఆధ్యాత్మిక పాటలు, గీతాలు పాడి భజనలు చేశారు. తర్వాత మహిళలు, పురుషులు సంయుక్తంగా ఆనందోత్సాహాలతో వలయాకారంగా నర్తిస్తూ పల్లకి ముందు స్టెప్పులు వేస్తూ ముందుకు సాగారు. కుల, మత, లింగ, వర్ణ, వయోభేదం లేకుండా "రామకృష్ణ జానకీ... జై బోలో హనుమాన్ కీ..." అంటూ నినదించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ వారు అన్నసత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సాయి సేవకులకు తేనీరు ఇచ్చి లడ్డూ ప్రసాదాన్ని అందించి సేవ యొక్క ఔన్నత్యాన్ని వివరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# బాన్సువాడలో నీరా.. ఆరోగ్యానికి అమృతం..

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ మండలం మొగులాన్‌పల్లి గ్రామం నుంచి స్వచ్ఛమైన ఈత తేనీరు ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంది. మొగులాన్‌పల్లి గ్రామంలో రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ఈత చెట్ల నుంచి లభిస్తున్న నీరా అందుబాటులోకి వచ్చింది. గ్రామానికి చెందిన విటల్ గౌడ్ సుమారు 1200 ఈత చెట్లను పెంచు తూ,వాటి నుంచి సహజ సిద్ధంగా వచ్చే స్వచ్ఛమైన నీరాను ప్రజలకు అందిస్తున్నారు. ప్రస్తుతం ఈత చెట్లు ఈత దశలో ఉండటంతో రోజూ తాజా నీరా లభ్యమ వుతోంది.అదే సమయంలో ఎలాంటి కల్తీ లేకుండా సంప్రదాయ పద్ధతిలో చెట్లనుంచి వచ్చే కల్లు కూడా అందుబాటులో ఉంది.నీరా అనేది ఈత,తాటి చెట్ల నుంచి సహజంగా వెలువడే తేనీరు.ఇది తెల్లగా,తీయగా,తేలికపాటి రుచితో ఉంటుంది.ఎలాంటి రసాయనాలు, ప్రాసెసింగ్ లేకుండా నేరుగా చెట్టు నుంచి తీసుకోవడం వల్ల ఇది పూర్తి గా సహజ పానీయం.గ్రామీణ ప్రాంతా ల్లోతరతరాలుగాదీనినిఆరోగ్యపానీయంగా విని యోగిస్తున్నారు. నీరావల్లకలి ఉపయోగా



లు..శరీరానికి శక్తి..నీరాలో సహజ గ్లూకోజ్, ఫ్రుక్టోజ్ ఉండటం వల్ల తక్షణ శక్తిని అంది స్తుంది. శ్రమ చేసే రైతులు, కార్మికులకు ఇది ఎంతో ఉపయుక్తం.జీర్ణక్రియకు మేలు,నీరా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్, మల బద్ధకం వంటిసమస్యలను తగ్గిస్తుం ది.ఇమ్యూనిటీ పెరుగుదల.విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉండటంతో శరీర రోగ నిరోధక శక్తిపెరుగుతుంది.

**డీహైడ్రేషన్ నివారణ..**

వేసవికాలంలో శరీరంలో నీటి లోపం రాకుండా ఉంచే సహజ ఎలక్ట్రోలైట్ లాగానీరాపనిచేస్తుంది.

**రక్తహీనతకు ఉపశమనం..**

నీరాలో ఐరన్ ఉండటంతో హీమో గ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. మధుమేహు లకు మితంగా ఉపయోగకరం.శుద్ధమైన నీరాకు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటంతో మితం గా తీసుకుంటే షుగర్ ఉన్నవారికీ ఇబ్బంది కలిగించ దు.మొగులాన్‌పల్లిలో లభిస్తున్న ఈ స్వచ్ఛమైన నీరా, కల్తీ లేని కల్లు ఆదాయ మార్గం గా మారడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యక రమైన పానీయంగా నిలుస్తోంది. రోడ్డుకు సమీపంలోనే లభించడంతో ప్రయాణికులు, స్థానికులు సులభంగా ఈ సహజ పానీయాన్ని ఆస్వాదించగలుగుతున్నారు.ప్రకృతి ఇచ్చిన ఈ అమృతాన్ని వినియోగించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత గా మారుతోంది. ప్రభుత్వం కూడా నీరా పాయింట్ల ను ప్రోత్సహిస్తుంది. బాన్సువాడ ప్రాంతం లో నీరా లభించడం ఈప్రాంత వాసులకు అదృష్టం. నీరా,స్వచ్ఛమైనకల్లుకావలసినవారుఈనెంబర్కు99 63493983 సంప్రదించాలని విట్టల్ గౌడ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముంబైలో జరిగే మార్తన్ టోర్నీ కి జిల్లా క్రీడాకారుడు మోతె శ్రీనివాస్

**సూర్య ఇందూర్**



ఈనెల 18 నుండి ముంబైలో జరిగే 42 కిలో మీటర్ల మార్తాన్ టోర్నమెంట్ కు నిజామాబా ద్ ఉమ్మడి జిల్లా నుండి శ్రీనివాస్ పాల్గొంటు న్నారు. శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట నివాసి. ఈ టోర్నమెంట్ ముంబైలోని కొలువరి గ్రామం, విద్యానగరి, తూర్పు ముంబై, యూని వర్సిటీ ఆఫ్ ముంబై లో జరిగే టోర్నమెంట్ పాల్గొంటాడు. ఈయన ఇంత కుముందు బెంగళూరు కలకత్తా లో జరిగిన 42 కిలోమీటర్స్ మార్తాన్లో పాల్గొని పథకా లు సాధించారు. ముంబైలో జరిగే మార్తాల్లో కూడా పథకం సాధించాలని ఆయన నిత్యం సాధన చేసే జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ అసోసియేషన్ కార్యవర్గం పథకంతో తిరిగి రావాలని తెలిపారు. ఆ టోర్నమెంట్లు పాల్గొనే శ్రీనివాస్ అప్లికేషన్ నెంబర్ 11172, అలాగే బిబ్ నంబర్ 14638 అని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సురక్షితంగా గమ్యాన్ని చేరండి.... హెల్మెట్ , సీట్ బెల్ట్ వాడండి

**సూర్య కామారెడ్డి టౌన్**



(అరైవ్ –అలైవ్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున గౌరవనీ యులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐ.పీ.స్.గారి ఆదేశాలతో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు, నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణి ంచేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపవద్దంటూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సురక్షత ప్రయాణం చేసి గమ్యం చేరాలని ఒక్కసారి ఆక్సిడెంట్ జరిగితే మన కుటు ంబం పెద్దదిక్కును కోల్పోతుంది అని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి. ప్రభాకర్.మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న బారాస అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా ,మాజీ చైర్మన్ ఏగుల నర్సింలు,

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన ను ఘనంగా నిర్వహించారు శుక్రవారం గ్రామంలో ప్రజల సహకారం తోపాటు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గొల్లపల్లి రాజు ఆర్థిక సహాయంతో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరి ంచారు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా, ఎల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ రేగుల నర్సింలు , హాజర య్యారు ఈ సందర్భంగా బారాస ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఆయన గ్రామ ప్రజలను కొనియా డారు చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు కొండాపూర్ మైలారం పీఠా ధిపతులను ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ మాజీ అధ్యక్షులు ఏగుల నర్సింలు మాట్లాడుతూ గ్రామస్తులు కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని ఇలా దేశ నాయకుల విగ్రహాలను ఆవిష్కరించడమే ,కాకుండా, గ్రామంలోని యువతకు సంబం ధించిన ప్రతి ఒక్క కార్యక్రమం ముందుండి నడిపించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, గ్రామ సమస్యలను గ్రామస్తులతో కలిసి పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సురేందర్ గోపాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల అరెస్టులను ఖండిస్తూ ధర్నా

**- టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు**

**సూర్య కామారెడ్డి టౌన్**




ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్‌టీవీ విలేకరులు నిర్వహి ంచిన నిరసన ధర్నాకు టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది. ఎన్‌టీవీ విలేకరులు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, సభ్యులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆందో ళన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్‌టీవీ విలేకరులకు మద్దతు ప్రకటించారు. జర్నలి స్టుల అరెస్టులను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి, వ్యవసాయ మోటర్ సబ్సిడీ పత్రాల పంపిణి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామంలో 286 గృహజ్యోతి పత్రా లను, 296 వ్యవసాయ మోటార్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ నవీన్, గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మూగబోజన్న, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ గౌడ్, బాల్కొండ మైనార్టీ శాఖ అధ్యక్షుడు జావేద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంజిత్ కుమార్ కత్తి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు జక్క గంగా రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరమణ రెడ్డి, జక్క గంగారం, నవీన్, శ్రీనివాస్, సాయిలు పాల్గొన్నారు.

## క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామీణ ప్రాం తా లలో ఉండే క్రీడా కారులను గుర్తించి వారు జాతీయ స్థాయి లో రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, మండ లంలోని అంతంపల్లి గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి చెప్పారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా గురువారం గ్రామంలో వాలీ బాల్, క్రికెట్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొ ందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమెంటోలను బహుక రించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు చిట్టెడి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి,పున్న గంగయ్య, వీడిసి అధ్యక్షులు పిట్ల రాములు గ్రామ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య రెంజల్**




ప్రయాణం చేసే సమయంలో రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై చంద్రమోహన్ లు సూచించారు. శుక్రవారం రెంజల్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల్ల భాగంగా అవగాహన కార్యక్రమాన్ని, ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామాబాదు పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అర్రైవ్ అలైవ్ అనే ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు టూ వీలర్ మీద పోయేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడపడం,పరిమితికి మించి ప్యాసింజర్లను నింపి ఆటోలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత పెర్కిట్

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



గత నాలుగు రోజులుగా ముప్కాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు శుక్రవారం రోజుతో ముగిసినట్లు పన్నీరు వెంకటేష్ స్మారక టోర్నమెంట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా కబడ్డీ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మొత్తం 20 జట్లు పాల్గొనగా పెర్కిట్ జట్టు విజేతగా నిలిచిందని అన్నారు. విజేతకు రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్ ను, రన్నర్ గా నిలిచిన ముప్కాల్ జట్టుకు రూ.5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, అధ్యక్షుడు శ్రీధర్,శ్రీనివాస్,శబీర్, నవీన్,ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్ టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్

**సూర్య ఇందూర్**

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్ టీయూ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సరపు క్యాలెండర్ ను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ ఈరోజు తన చాంబర్ లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ దీూఖ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించడమే కాకుండా ప్రభుత్వ సెలవులు అన్ని రకాల క్యాలెండర్ లలో ఉంటాయి కానీ ప్రపంచ చరిత్ర గమనాన్ని మార్చిన మహనీయుల జయంతులు వర్ధంతులతో ముద్రించడం అభినందనీయమ



న్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దండి వెంకట్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్ టీయూ ప్రభుత్వ సెలవులతోపాటు భారతదేశంలో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం జరిగిన ఉద్యమాలకు నాయకత్వం వహించిన గౌతమ బుద్ధుడు సావిత్రమ్మ పూలే మహాత్మా జ్యోతి బా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ నారాయణ గురుల నుండి ప్రపంచ కార్మిక వర్గ రాజ్య నిర్మాతలైన కారల్ మార్క్స్,లెనిన్, స్టాలిన్ మావో, చేగువేరా వరకు జయంతులు వరకు తమ క్యాలెండర్ లో పొందుపర్చినట్లు తెచ్చి తెలిపారు. ఈ కార్యక్ర మంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షు లు సబ్బని లత, యూనియన్ నాయకులు కొమ్ము రాహుల్,ఆర్. మురళి, బిఎల్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి గౌడెల్లి గంగా శంకర్, హైమద్ పాషా లు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలకు జీవం పోయాలి

**- ఎస్ ఐ రాము వెల్లడి**

**సూర్య మోర్తాడ్**

మన దేశంలో అనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలకు జీవం పోయాలని, మోర్తాడ్ ఎస్ ఐ రాము అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మోర్తాడ్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, పాల్గొని అనేక రంగుల మిశ్రమాలతో ముగ్గులు వేయడంతో ఆ ప్రాంగణమంతా అందమైన రంగవల్లులతో నిండిపోయింది. న్యాయనిర్ణేతలైన మాజీ సర్పంచ్ భోగ ధరణి ఆనంద్, మహిళ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఉత్తమ ముగ్గులను ఎంపిక



చేసి నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ, పండగలు, పబ్బాలు, అంటేనే సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడతాయని, నేటి తరాలతో పాటు రానున్న తరాలకు పండగల యొక్క ప్రాముఖ్యత తెలవాలంటే ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎక్కడ ఉన్నా కుటుంబ మూలాలను, సంస్కృతి మూలాలను, ఎప్పటికి మర్చిపోవద్దని ఆయన కోరారు. ముగ్గుల పోటీలో విజేతలుగా కళ్యాణి, పూజ, సరళిక లు నిలిచారు. వీరికి మెమోంటోలతో శాలువాలతో సర్పంచ్ భోగ ఆనంద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్, క్లబ్ సభ్యులు సన్మానించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో వ్యాఖ్యత గా మగ్గిడి శంకర్, ప్రోగ్రాం చైర్మన్ ఎలాల రాజ్ పాల్, ట్రెజరర్ నిమ్మ రాజారెడ్డి, కడపటి రాజేశ్వర్, కడపటి లింగారెడ్డి, ముస్కు రమేష్, సామ జగన్నాథ్, జైడి చిన్న గంగారెడ్డి, వాంకరి శ్రీనివాస్, భోగ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని
## ఈనెల 18న జరిగే TUCI రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సూర్య ఇందూర్**

మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోట గల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఈనెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) రాష్ట్ర సదస్సును నిర్వహిస్తు న్నారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమన్నారు. ఇన్ని




రోజులు వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాల అమలును వేగవంతం చేశారని ఆరోపించారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికులు అనేక హక్కులను కోల్పోతారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పెట్టుబడిదా రులకు కట్టు బానిసలుగా చేయటం కోసమే ఇలాంటి చర్యలకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 లో సుప్రీంకోర్టు తీర్పిస్తే, ఈనాటి వరకు అమలు చేయని మోడీ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు కంపెనీల అనుకూల విధానాలను విడనాడాలని హెచ్చరించారు. వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, డి.కిషన్, జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి, జిల్లా నాయకులు బి.మురళి, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన బాన్సువాడ యువకులు

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ పట్టణంలోని కోటగల్లి ప్రాంతానికి చెందిన పద్మ నరేష్‌తో పాటు పురుషో త్తం, బాలకృష్ణసతీష్,మోహ న్, రవి, కిరణ్, సచిన్, వేద ప్రకాష్, శశి కుమార్, భూమేష్ శుక్రవారం కామారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజు లు సమక్షంలో భారతీయ జన తా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరు తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుం దని భరోసా ఇచ్చారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించడ మే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని, అందుకే ప్రజలు ఆ పార్టీపై నమ్మకం కోల్పోయారని తెలిపారు. ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నా



రని, వచ్చే స్థాని క ఎన్నికల్లో బాన్సు వాడ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు .కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోణాల గంగా రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడలోనిపాత బాన్సు వాడ 5వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో ఆయమ్మగా పని చేసిన సందువట్ల నాగవ్వ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబానికి ప్రభుత్వంతరఫున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని సీడీపీఓ సౌభాగ్య శుక్రవారం అంద జేశారు. ఆయమ్మ అంతిమయాత్ర ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందిం చారు. ఈ సందర్భంగా నాగవ్వ అకాల మృతి పట్ల సీడీపీఓ సౌభాగ్య విచారం వ్యక్తం చేశారు. ఆమె సేవలు ప్రశంసనీయ మని,కుటుంబానికి అంగన్వాడి శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలి పారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహా దేవి, బాలమణి, స్వరూప,అరుణ పాల్గొన్నారు.

## కబడ్డీ నూతన అసోసియేషన్ ఎన్నిక

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



తెలంగాణ కబడ్డీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కబడ్డీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జీవన్‌ఆర్ గార్డెన్స్ నందు ముప్కాల్ కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించుకొని, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా మోతే గంగారెడ్డి, అధ్యక్షులు గా ఏలేటి గంగాధర్ (విజయ్), ప్రధాన కార్యదర్శిగా ముస్కు శ్రీనివాస్, కోశాధికారిగా గాండ్ల చిన్న బాలరాజ్, ఉపాధ్యక్షులుగా గద్దల గంగారం, ఏలేటి రాములు, సహ కార్యదర్శి గొర్రె మోహన్, లోక సుభాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బద్దం హన్మాండ్లు, బుర్కల సాయిలు మరియు కార్యవర్గ సభ్యులుగా ఏలేటి మల్లారెడ్డి, ఇలియాస్, బద్దం అశోక్ రెడ్డి, ముస్కు చిన్న నర్సయ్య, కంచు నరేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్కు మోహన్, దేవరాజు, సుంకరి ప్రదీప్, గంగారాజు, వై.గంగాధర్, హరీష్, మహేష్, చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు అందరు పాటించాలి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనాదారుడు పాటించాలని స్థానిక ఎస్సై కిరన్ పాల్ సూచిం చారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజుద్దీన్, ఆర్ ఐ రాఘవ, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి

**సూర్య- ఐక్కనూరు**



క్రీడాకారులను ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ప్రోత్సహించాలని,మండల కేంద్రంలోని శ్రీరామనగర్ కాలనీకి చెందిన రైజింగ్ స్టార్స్ ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కబడ్డీ పోటీలలో విజయం సాధించిన జట్టుకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కబడ్డీ పోటీలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు మాజీ సర్పంచ్ తునికి వేణు, సీనియర్ న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్, సార్ల సందీప్, శ్రీరామ్ వెంకటేష్, ఉప్పర్ రమేష్, హౌజీ కరణ్, బత్తుల గంగారాం, బత్తుల సునీల్, బండి స్వామి, పిట్ల నవీన్, ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మల్లన్న టెంపుల్ టీం విజేతగా నిలువగా,ఈగల్ టీం రన్నర్ అప్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం కల్పిస్తూ ప్రతి సంవత్సరం కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్న రైసింగ్ స్టార్స్ ఆర్గనైజేషన్ ను అభినందించారు. క్రీడలు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ధైర్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడతాయని యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. తర్వాత రైజింగ్ స్టార్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మానకొండ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు తొడంగల హరీష్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## భూంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఛాంపియన్ టీం

**- మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కే కార్తీక్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భూంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో నాలుగు టీం లో పాల్గొన్నాయి క్వాలిఫైయర్.1 భాస్కర్ టీం మరియు సురేష్ టీం ఆడగా డ్రా మ్యాచ్ అయింది తర్వాత సూపర్ ఓవర్ లో సురేష్ టీం బ్యాటింగ్ కు వచ్చిన కె కార్తీక్ ఆరు బంతుల్లో 10 రన్స్ కొట్టాడు తర్వాత భాస్కర్ టీం ఆరు బంతాల్లో 11 రన్స్ చేయాల్సి ఉండగా సెకండ్ ఇన్నింగ్లో బ్యాటింగ్ కు వచ్చిన సాయిలు ఫస్ట్ బాల్ డాట్ చేసి తర్వాత బాల్ షార్ట్ కొట్టడానికి ప్రయత్నం చేసి నేరుగా ఫీల్డర్ చేతిలోకి క్యాచ్ ఇచ్చి వెనితిరిగాడు తర్వాత బ్యాటింగ్ వచ్చిన నవీన్ తర్వాత బంతికి షార్ట్ కొట్టడానికి ప్రయత్నం చేసి నేరుగా పిల్లర్ కు క్యాచ్ ఇచ్చి వెనితిరిగాడు అనంతరం ఫైనల్ కు సురేష్ గౌడ్ టీం



వెళ్ళింది అనంతరం తర్వాత ఎలిమినేటర్ మ్యాచ్ స్టార్ట్ అయింది భాస్కర్ టీం మరియు లక్ష్మణ్ టీం పోటా పోటీగా ముందుకు సాగింది అనంతరం లక్ష్మణ్ టీం విజయం సాధించగా. ఫైనల్ మ్యాచ్ సురేష్ గౌడ్ మరియు లక్ష్మణ్ టీం ఫైనల్ కు చేరాయి. ఫస్ట్ ట్రాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన సురేష్ గౌడ్ టీం 12 ఓవర్ 50 రన్స్ ఐదు వికెట్లు కోల్పోయాయి సెకండ్ ఇన్నింగ్స్ కు దిగిన లక్ష్మణ్ టీం 9 ఓవర్ లకు 35 రన్స్ చేసి పదవి వికెట్లు కోల్పోయాడం జరిగింది అనంతరం సురేష్ గౌడ్ టీం 16.రన్స్ తేడాతో గెలుపొందడం జరిగింది. గెలిచిన టీంకు భూంపల్లి గౌడ్ సంఘ తరఫున బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ యువత చెడు అలవాటు నుంచి దూరంగా ఉండేలా మద్యం వద్దు మైదానం వద్దు గంజాయి వద్దు గ్రౌండ్ మనకు హద్దు అనన్య నినాదాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు క్రీడల్లో గ్రామీణ వివాహకులు క్రమశిక్షణ ఐక్యత సేవాభావం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని గౌడ్ సంఘ సభ్యులు తెలిపారు విజేతలు సురేష్ గౌడ్ టీం సభ్యులు వి నవీన్. జె విజయ్. జి శ్రీకాంత్. కె కార్తీక్. పి రవితేజ. వి కార్తికేయ. టి వినయ్. సాయి తేజ పి సాత్విక్. ఆర్ భాస్కర్. వి తేజ. మరియు గౌడ్ సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ క్రికెట్ విజేత పవర్ హిట్టేర్స్

**-ట్రోఫీని అందుకున్న పవర్ హిట్టేర్స్ టీం**

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో పవర్ హిట్టేర్స్ టీమ్ క్రికెట్ విజేతగా నిలిచింది,ద్వితీయ స్థానంలో గల్లీ బాయ్స్ గొలుపొందిదని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కనున్న గ్రౌండ్ లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటోలు నిర్వహించారు.ఈ పోటీలో మండల కేంద్రానికి చెందిన 8 జట్లు పాల్గొన్నాయి. క్రికెట్ లో గెలుపొందిన విజేతకు ట్రోఫీని 4999 రూపాయలు ప్రైజ్ మనీ,ద్వితీయ స్థానానికి 2999 రూపాయల ప్రైజ్ మనీని ఎంపీడీవో నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.ఈ క్రికెట్ పోటీలో బ్యాట్మెన్ గా మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన పవర్ హిట్టేర్స్ క్యాప్టెన్ దూరిశెట్టి ఉమేష్ కు బెస్ట్ బ్యాట్ మెన్ కప్ ను అందజేసి పవర్ హిట్టేర్స్ టీంను అభినందించారు.క్రికెట్ టీం లను బెస్ట్ ఏంపరింగ్ చేసిన యూసుఫ్,ఫారుఖ్ లను పలువురు అభినందంచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఆటను వెలికి తీయడం కోసమే ఈ పోటీలను నిర్వహించడం జరిగిందాన్నారు .ఓడినవాళ్ళు క్రుంగి పోకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని క్రీడాకారులకు సూచించారు. క్రిడమైదానం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి క్రీడ మైదానం కోసం కృషి చేస్తానని క్రీడాకారులకు మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్,మాజీ సర్పంచ్ అఫ్రోజ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాహబ్,నగేష్,భాస్కర్ గౌడ్,సాయికుమార్, లింగంపేట్ టౌన్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్నారులకు మరియు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు ఆవుల సవిత నరేష్ తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోకుండా పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. ముగ్గుల పోటీలను నిర్వహించగా ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పాముల సాయిలు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదుర్కొండా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మొరవేయిస్తానని హామీ ఇచ్చిన రూరల్ ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**



సిరికొండ మండలం తూంపల్లి, వర్జున్ తండా,గోప్య నాయక్ సర్పంచ్ లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి దగ్గరికి రావడం జరిగింది ఎదుర్కొండా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మొరం రోడ్డు వేయడానికి ఎమ్మెల్యే ను కోరడం జరిగింది భాస్కర్ రెడ్డి సహకారంతో మరియు నిజామాబాద్ రూరల్ యుత్ అధ్యక్షుడు మహేందర్ చెప్పడంతోఎమ్మెల్యే సనుకులంగా స్పందించి రోడ్డు చేస్తానిహామీ ఇవ్వడం జరిగింది చెప్పగానే మొరం వేయడానికి గోప్యనాయక్ తాండ సర్పంచ్ రవి నాయక్ వర్జున్ తండా సర్పంచ్ మోజీరం ముందుకు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో తూంపల్లి గ్రామ సర్పంచ్ జింక రాజేందర్ గోపి నాయక్,తండా ఉప సర్పంచ్ బంకట్లాల్, కిషోర్ గౌడ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పత్రాలను, పంపిణీ చేసిన అధికారులు

**సూర్య బాల్కొండ**

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గృహ జ్యోతి 200 యూనిట్ల సబ్సిడీ ఉచిత విద్యుత్తు అమలైన వారి పత్రాలను మరియు అగ్రికల్చర్ కు సంబంధించిన విద్యుత్తు పత్రాలను బాల్కొండ లోని మహాలక్ష్మి గుడి వద్ద పంపిణీ చేసిన విద్యుత్ అధికారులు శ్రీనివాస్ ఏడిఈ, కిషన్



ఏఈ, నరసయ్య లైన్మెన్, మల్లేష్ లైన్మెన్, రవి జూనియర్ అసిస్టెంట్, సత్యం ఏఎల్ఎం తదితరులు విద్యుత్ అధికారులు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు గృహ జ్యోతి పత్రాలను అందజేశారు.

## ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

**- దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్**

**సూర్య-నవీపేట్**



తెలంగాణ రాష్ట్రంలో మోడల్ పాఠశాల ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైందని ప్రిన్సిపల్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ ప్రవేశాల కొరకు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రవేశ పరీక్షలకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడునని అన్నారు. ఏప్రిల్ 19న ప్రవేశం కొరకు పరీక్ష ఉంటుందని, 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని సూచించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరినారు. 6వ తరగతిలో ప్రవేశాల కొరకు వంద సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు రుసుము జనరల్ కేటగిరి విద్యార్థులకు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు పిడబ్ల్యుడి విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలన్నారు. మండల పరిధిలో గల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కోరారు.

## ఆర్టీసీ మెకానికల్ గ్యారేజ్ లో టెక్నికల్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన రవాణా శాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని మెకానికల్ గ్యారేజ్లో టెక్నికల్ సిబ్బందికి రహదారి భద్రతపై శుక్రవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె. మధుకర్ మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులకు నిర్దేశిత కాల వ్యవధిలో సకాలంలో సర్వీసులు చేయాలని సూచించారు. బస్సుల సాంకేతిక పరిస్థితిపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది శ్రవణ్, కృష్ణ తేజతో పాటు ఆర్టీసీ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత

**సూర్య కామారెడ్డి**



జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను బీసీ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆవిష్కరించారు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత ను ఆహ్వానించారు క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల చైతన్యం, ఐక్యత కోసం జిల్లా లోని బీసీ కుల సంఘాల నాయకులు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లోక సంతోష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మణ్ యాదవ్, బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జి బాలకృష్ణ, డివిజన్ ఇంచార్జ్ కిషన్ యాదవ్, కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, బాన్సువాడ డివిజన్ యూత్ ఇన్చార్జి భూషణ్, నిజాంసాగర్ మండల అధ్యక్షులు గాజుల చంద్రశేఖర్, పిట్లం మండలం అధ్యక్షులు బాలరాజ్, కామారెడ్డి టౌన్ కార్యదర్శి దినేష్, నాగిరెడ్డిపేట మండలం ఇన్చార్జి నారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, బీసీ నాయకులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.